# అక్రమ మద్యం అరికట్టాలి

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నర్సింహారెడ్డి
- ఉమ్మడి జిల్లా, మహారాష్ట్ర అధికారులతో సమావేశం

ఎదులాపురం, అక్టోబర్ 19 : ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి మన రాష్ట్రంలోకి అక్రమ మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ సమన్వయంతో పని చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నర్సింహారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని డీఆర్‌డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎక్సైజ్ జిల్లా అధికారులు, మహారాష్ట్రలోని చంద్రాపూర్, యవత్మాల్ జిల్లాకు చెందిన జిల్లా అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్‌పోస్టుల వద్ద ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిఘా పెట్టాలన్నారు. చెక్‌పోస్టుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల్లో పూర్తి సహకారం అందిస్తామని యావత్మాల్, చంద్రాపూర్ ఎక్సైజ్ అధికారులు నితీశ్ షిండే, పాటిల్ సంజయ్ తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల్ సూపరింటెండెంట్ వై.హిమశ్రీ, బీ జ్యోతికిరణ్, కేజీ. నందగోపాల్, ఎస్‌హెచ్‌వోలు సీహెచ్ .శ్రీనివాస్, టీ మహేందర్ సింగ్, ఏసీ. ఏ.రాకేష్‌కుమార్, సిబ్బంది ఎస్.సమైయాశ్, లక్ష్మణ్‌రావు, మంగమ్మ, మోసిన్ అలీ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నర్సింహారెడ్డి

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత


ఎమ్మెల్యే జోగు రామన్నను సన్మానిస్తున్న కాలనీవాసులు

ఆదిలాబాద్ రూరల్/ఎదులాపురం, అక్టోబర్ 19 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని స్వీపర్స్ కాలనీలో గల మైసమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానంలో పాల్గొని మహా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మహిళలు, యువకులు శాలువాతో సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రుణాలు వసూలు చేయాలి

జైనథ్, అక్టోబర్ 19 : మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతినెలా వసూలయ్యేలా చూడాలని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గిమ్మ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ సూచించారు. బ్యాంక్ పరిధిలోని సంఘాల పని తీరుపై గురువారం ఐకేపీ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలు ఉన్నవారు వెంటనే చెల్లించి తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలన్నారు. సభ్యులు చిరువ్యాపారాలు నెలకొల్పి ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, సీసీ గంగారాం, వీవోఏలు రాజు, నర్సింగ్, గజానన్, బ్యాంకు ఎఫ్‌వో గణేశ్ పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చన

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 : ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌లో గల శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలోని దుర్గా మండపం వద్ద వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ మహిళలు గురువారం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాదయాత్ర

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 : ఆదిలాబాద్ పట్టణంలో గురువారం సాయంత్రం నిర్వహించిన చలో నవశక్తి దుర్గామాత మందిర్ పాదయాత్ర వైభవంగా సాగింది. కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ముందుగా కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, అక్టోబర్19 : మండలకేంద్రంలోని దుర్గాదేవి భక్తుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రాధాకృష్ణ మందిరం నుంచి ముత్నూర్ గ్రామంలోని గుట్టపై కొలువుదిన దుర్గాదేవి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, ఇంద్రవెల్లి గ్రామపటేల్ మారుతీపటేల్‌డోంగ్రే, ఎంపీటీసీ గీత్తే ఆశాబాయి, భక్తులు చింతావార్ సంతోష్, జవహర్‌లాల్, చింతావార్ దీపక్, ప్రకాశ్, కిశోర్‌కుమార్, గణేశ్, దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

బోథ్, అక్టోబర్ 19 : మండలంలోని సొనాల గ్రామ శివారులో దుకాణంపై దాడి చేసి రూ.3430 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ రాము తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.75 వేలు..

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జందాపూర్ ఎక్స్ రోడ్డుపై రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ సయ్యద్ ముజాహిద్ గురువారం రూ.75 వేలు పట్టుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మార్పీ లేని సిగరెట్లు అమ్మడం నేరం


జరిమానా విధిస్తున్న జిల్లా పొగాకు నియంత్రణ అధికారి శ్రీధర్

ఎదులాపురం, అక్టోబర్19 : ఎమ్మార్పీలేని సిగరెట్లు అమ్మడి నేరమని జిల్లా పొగాకు నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. శ్రీధర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌చౌక్, నేతాజీచౌక్, గాంధీ పార్క్, వినాయక్‌చౌక్, తదితర ప్రాంతాల్లో గురువారం పొగాకు నియంత్రణ బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాదారులు తాము అమ్మే పొగాకు ఉత్పత్తులపై మ్యాన్‌ఫ్యాక్చరింగ్ తేదీ , ఎమ్మార్పీ , ఇతర పూర్తి సమాచారం ఉండాలన్నారు. బహిరంగ ధూమపానం నేరం అనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి లేని పొగాకు ఉత్పత్తులు అమ్మిన వారిపై కొట్పా యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 18 ఏళ్లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు విక్రయించవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమించి పొగాకు ఉత్పత్తులు అమ్మిన ముగ్గురు యజమానులకు జరిమానా విధించారు. తనిఖీ బృందం సభ్యులు క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్, సోషల్ వర్కర్ చిరంజీవి, కానిస్టేబుల్ ప్రభాకర్ ఉన్నారు.

## క్రీడాకారులకు సన్మానం

ఉట్నూర్,అక్టోబర్ 19: అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో రాణించిన గిరిజన క్రీడాకారులను గిరిజన సంక్షేమశాఖ డీడీ దిలీప్ కుమార్ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో ఐదు పతకాలు రావడం సంతోషకరమన్నారు. పతకాలు సాధించిన శ్రీకాంత్, సోము, లింగు, పరశురాం, సతీశ్‌ను సన్మానించి, నగదు అందించారు. వీరిని ప్రోత్సహించిన సునంద్, లక్ష్మీరాంలను అభినందించారు. జావెలిన్ త్రోలో జాతీయ స్థాయి రికార్డు నెలకొల్పిన సతీశ్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఆత్రం భాస్కర్, క్రీడాధికారి పార్థసారధి, ఏవో రాంబాబు, ఏసీఎంవో అర్క జగన్, ఏటీడీవో క్రాంతి, ప్రధానోపాధ్యాయులు చందన్, దేవ్‌రావ్, క్రీడాకారులు, పీడీలు పాల్గొన్నారు.

## యువత మద్దతు బీఆర్‌ఎస్‌కే


తాంసి : పొన్నారి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు

తాంసి, అక్టోబర్ 19 : వచ్చే ఎన్నికల్లో యువత మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉంటుందని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. మండలంలోని పొన్నారి గ్రామంలో నాయకులతో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీలకు తెలంగాణలో స్థానం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజుల –శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ– రఘు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు స్వప్న–రత్న ప్రకాశ్, సదానందం, అండె అశోక్, అలాలి జ్యోతి– నర్సింగ్, మునేశ్వర్ భరత్, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి, ఆనంద్, అరుణ్ కుమార్, లక్ష్మణ్, మల్లయ్య, చంద్రయ్య, మహేందర్, వెంకట రమణ, పరమేశ్, శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్19 : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపు కోసం ఆదివాసీ ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు కృషి చేయాలని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివాసీ ప్రజాప్రతినిధులతోపాటు నాయకులతో గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కనక తుకారాం, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, మడావి భీంరావ్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, మాజీ ఎంపీటీసీ కనక మనుమంత్‌రావ్, మాజీ సర్పంచ్ కోరెంగా సుంకట్‌రావ్, నాయకులు కోరెంగా సుంగుపటేల్, తొడసం హరిదాస్, కుమ్ర రాంషావ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి : మాట్లాడుతున్న ఉట్నూర్ ఎంపీపీ పంద్రజైవంత్‌రావ్

## యువత భక్తి మార్గంలో నడవాలి

తాంసి, అక్టోబర్ 19 : యువత భక్తి మార్గంలో నడవాలని వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు అన్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో శారదా దేవి, భవానీ మాతకు గురువారం మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పొన్నారిలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారికి నిర్వాహకులు వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ మహిళలతో కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు


బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళా సిబ్బంది

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 : జిల్లాలో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ఆధ్వర్యంలో గురువారం డిపోలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. కార్యక్రమానికి ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎం (ఎం) హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఎఫ్ రాజేందర్, సీఐ విశ్వనాథ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.